



# ఖరుని ఆత్మకథ

యం. యస్. ఆర్. మోహన్

నీరెండ కాస్తూంది. వాౖరోజులుగా పడిన వర్షాల మూలంగా విశ్రాంతి దొరికింది. మళ్ళా ఈ రోజు చాకిరేవు ముఖం చూశాను. గుడ్డలు వారోజులుగా తేలేదని కష్టమర్స్ అంతా పేక తేశారని; కోపంతో మరో బుట్టెడు బట్టలను నా వీపుపైన పెక్కి, మరీ తోలుకు వచ్చాడు చాకిరేవుకు మా యజమాని, హిజ్ ఎక్సలెన్సీ మిస్టర్ చాకల్రావు. ప్రొప్రయిటర్— రాజా వాషింగ్ కో. అలా లేలేత వచ్చికను నములుతూ ఉన్న నాకు "అబ్బే! ఏం వరదలో" అని మా చాకల్రావు—పక్కింటి చాకలి రామన్నగారి భార్య సుబ్బమ్మతో అనడం విన్పించింది. "అవును— ఈ వరదల్లో సగం గుడ్డలన్నా కొట్టుకుపోతే బాగుండును— బరువన్నా తగ్గును" అన్నాను నేను. ఈ మాట వినివినగానే నా దగ్గర నిలబడివున్న పక్కింటి రామన్నగారు తోలుకొచ్చిన మాక్లాస్‌మేట్ "ఛీ—వెధవా కుక్కకున్న విశ్వాసంలేదనే ని (వ) న్ను గాడిదా అన్నారు. మన యజమానులకు నష్టం తలపెట్టుట చాలా ఘోరం." అని నన్ను మందలించాడు.

అంతా ఇంతే. నన్ను మందలించేవారే. ఇంతలోకే మునుపు ఒకసారి, బరువెక్కగా అనిపించి., ఈ బాధపడలేక, మా యజమాని ఒక సందులో అటువైపు తిరగ్గానే, ఇటువైపు తిరిగి (మూటతో సహా) పరుగెత్తి, ఒకచోట కాలుజారి పడ్డాను. ఎదురుగా వస్తున్న మా మేనత్తగారి పేలు విడిచిన బావమరిది చెల్లెలు కొడుకు స్నేహితుడు ఎదురై "ఏమిటీ కథ! ఏమా కంగారు" అన్నాడు. నేను కన్నీరు కారుస్తూ గాద్గదికంగా నా కథనంతా వినిపించుచూ "చూడు బ్రదర్! ఈ బాధ ఏలా పడనూ— తిండి లేదు. బరువెక్కువ. అందుకని ఈ బాధ భరించలేక పారిపోతున్నాను" అనగానే "మిస్టర్! నీలాంటి వాళ్ళుండబట్టే మన జాతినంతా వెధవ గాడిదల జాతి అని మానవులంతా నిందిస్తున్నారు. నాకు మా చెడ్డ కోపం వచ్చింది. "చూడయ్యా! పంచతంత్రం కథలు చదివావా! అందులోను మనవాడొకడు, తన యజమానికి మంచి చేయబోయి హాని కొని తెచ్చుకొనుట నీ వెరుంగవా? అని ప్రశ్నించాను. "వాట్! ఎవరా యజమాని! ఏమా కథ" అని ప్రశ్నించాడు, మా మేనత్తగారి సో అండ్ సో. నేను కథను వినిపించాను.

"పూర్వంబున వాషింగ్ టవున్ అను నగరంబున ఒక చాకలి వసిస్తూ ఉండెను. అతనికి ఒక విశ్వాసం (కల జంతువు) మరొక పరోపకారం (చేయు మనస్తత్వముగల మన జాతివాడు) ఉండిరి. ఒక రోజు అర్ధరాత్రి చాకలి ఇంటిలో దొంగలు పడగా, పరోపకారం— విశ్వాసంతో "మిత్రమా! గాంచితివా— ఎవ్వరో మన గృహంబున ప్రవేశించి, మన యజమానికి హాని తలపెట్టనున్నట్లున్నది. కావున కొంత అరచి మన యజమానిని మేల్కొలుపుమా" అనగా, విన్నా, విశ్వాసం "పోవోయీ— నాకు సరిగా తిండి పెట్టడు— పోతేపోనీ— దొంగలు ఎత్తుకుపోయేది బట్టలేగా— నీకు బరువన్నా తగ్గుతుంది." అనెను. అంతట ఆ పలుకులను వినిని, పరోపకారం "ఏ పేరు విశ్వాసం. కాని అంతా అవిశ్వాసం ఒక్కటేనున్నాయి నీలో. నే నిదే మన యజమానిని మేల్కొలిపెదను. కను సునుపు తన మృధు మధుర కంఠమునెత్తి, మేలుకొలుపు పాట పాడగా— దొంగలు (గుడ్డలతోసహా) పారిపోయ్యారు. యజమాని లేచి, నిద్రాభంగమునకు కోపగించి, ఒక బడితెతో మనవాడైన పరోపకారాన్ని కు చెప్పలేక కన్నీరు కార్చాను "ఆహా ఇది నిజమేనా— ఎంత దురదృష్టవంతుడవోయీ పరోపకారం" అంటూ గొంతెత్తి హృదయ స్పందన సగునట్లు విలపించాడు మా మేనత్తగారి... స్నేహితుడు.

ఇట్లా మే మిద్దరం పరోపకారాన్ని గురించి చింతిస్తుండగా ఎప్పుడొచ్చాడో మా యజమాని వచ్చి, వాలుగంటించి, లాక్కుపోయాడు. పోతూ పోతూ మా మిత్రుణ్ణి తలచుకుని రెండు కన్నీటి బొట్లు కార్చాను.


అట్లా మా యజమానితో ఆ రోడ్డులో పోతుంటే —ఒక గుడిలో (అది బడి అంట లెండి) ఒక పంతులు :

"గంగిగోవు పాలు గంటడైనను చాలు, కడవడైన నేమి ఖరము పాలు" అని చెప్పేస్తుంటే, పిల్లవాడు "గంగిగోవుపాలు కడవడైన నేమి —గంటడైనను చాలు ఖరము పాలు" అంటున్నాడు. దాంతో కోపం వచ్చిన ఆ పంతులు —ఇంకేమి అనలేక "సరిగా చదవరా వెధవా -గాడిద వెధవా" అంటూంటే ఎవరు నన్ను వెధవంటున్నారే అని వెనక్కు తిరిగి చూశాను. కాని నన్ను కాదనేసరికి ఎంతో చింత వేసింది. "ఛీ. ఛీ! ఇప్పుడు ఈ పిల్లలంతా చదువు నేర్చుకోలేక సర్వవిద్యా పారంగతులమైన మాకే కళంకం తెస్తున్నారు —"సభా 'ఖ' రుడు" "సుధా 'ఖ' రుడు" మొదలైన ప్రఖ్యాతిగాంచిన పేర్లుగల మమ్ము, ఒక్క రాల్ ఒక చదువురాని విద్యార్థితో పోలిస్తే —ఎంత అవమానం. ఏంత ఇగి. ఎంత అదీ —పిల్లమీద పరువునష్టం దావా వేయాలనుకొన్నాను.

నిజంగా నేమనకవి అంటారే, - నాకు తెలీదనుకోండి —చాల గొప్ప కవి. ఏందుకంటే ఆయనే కనుక "కడవడైన నేమి గోవుపాలు" అంటే మా బిడ్డలకు పాలు లేకుండా -(ఇప్పుడు ఆవు దూడల మాదిరి) -అవస్థ పడేవారు. కావున ఆయనకు నిజంగా మా జాతి తరఫున వందనా లర్పించాను.

* * *

సరే అది అలా కానీండి. నే నొకరోజున మా అమ్మతో, వీధిలో పోతూంటే, ఒకావిడ, తనమాట వినని బిడ్డతో "చూడరా! ఆ గాడిదపిల్ల వాళ్ళమ్మ చెప్పినమాదిరి, నడుస్తూంది చూడరా! దాని



## ఖరుని ఆత్మకథ

బుద్ధిలో సగం కూడ లేదు కదరా నీకు'' అంటూంటే విన్న నేను, మా అమ్మ గర్వంగా తలెత్తుకొని నిటారుగా నడిచాము. ఇంటికొచ్చాక మా అమ్మ నన్ను మెచ్చుకొంటూ ఇలా అంది : ''ఇలా మంచిపేరు సంపాదించాలి నాయనా ! మన వంశంపేరు నిలబెట్టాలి. మీ వంశంలో మీ ముత్తాతకు మూడు వేల మూడు నందలా ముప్ఫయిమూడవ తరంలో మనజాతి మూలపురుషుని కాళ్లను. భగవంతుడైన ఆ శ్రీకృష్ణుని నాయన వసుదేవుడట్లాటివాడే పట్టుకొన్నాడట. కాబట్టి ఆ వంశం పేరు నిలపాలిరా నువ్వు'' అంది. ''సరే'' నన్నట్టుగా తలూపాను.

*  *  *

ఇన్ని రోజులు సంగీతంలో మేమే పైచెయ్యిగా ఉంటే –ఇప్పుడు కొందరు మహానుభావులు మా కంట్లో దుమ్ముకొట్టి –మా రాగాలను సొంతం చేసుకొని ప్రైజులు సంపాయిస్తున్నారు. కానీ సంతోషించదగ్గ విషయం ఏమిటంటే ఈమధ్య సినిమాల్లో వచ్చే ''రాక్ అండ్ రోల్'' పాటలకన్నా మా గాత్రసంగీతమే బాగుందని చాలమంది మెచ్చుకొంటుంటే –నాలుగు చెవుల్తో నే విని ఆనందించాను. ఎందుకంటారా మా తాతగారే మహా ఘనత వహించిన ''గాన గార్దభ'' ''ఖరప్రియ రాగనేత్త'' యిత్యాది బిరుదాంకితులైన శ్రీ శ్రీ ఖరేశ్వరరావు గారు.

ఇంకొక మాట –మేము –మా పేరు ఎంతవరకూ వచ్చామంటే, ఇప్పుడు ప్రేయసీప్రియులు పూర్వములో వలె హంస సందేశం –మేఘసందేశం –శునకసందేశం. అయాంసారీ –శుకసందేశం — పంపుకొనేటట్లు –ఇప్పుడు గార్దభ సందేశం పంపుకో వచ్చునని, అందులకు మేం పనికివస్తామని –నిరూపించడానికై –''లక్షాధికారి'' సినిమాలో –రేలంగి –గిరిజను ప్రేమించేటప్పుడు ముందు –మా పక్కింటికి ఎదురింట్లో ఉండే మా మేనత్త కూతుర్ని ''ఐ లవ్ యూ'' అని మొదలుపెట్టి, తర్వాత గిరిజను ప్రేమించాడట –మీరు చూడలేదేమో—

అప్పటినుంచి దానికి ఒకటే గర్వం –తనే సినిమాలో నటించినట్టు –తననే గిరిజకంటే –రేలంగి ముందు ప్రేమించినట్టు ..... ఇది గర్వం గాక మరేమిటో –అప్పట్నుంచి, అది రోజూ నాల్గు పొద్దులా ఉలవ గింజల మసాలాదోసె, పచ్చిగడ్డి పచ్చడి, ఉడికిన గింజల సాంబార్ లేందే తిండి తినటంలేదు. ఉడుకు (మురికి) నీళ్ల స్నానం లేందే నిద్రపోవటంలేదు. ఈమాట అది వినేటట్టు మరెక్కడన్నా అనేరు. దానివన్నీ గాడిద బుద్ధులే—ఎవరన్నా ఏమన్నా అంటే— గాడిద మాదిరి తంతుంది. జాగ్రత్తండోయ్.

మావాడింకొకడున్నాడు—అస్తమానం ''హైలే —హైలే'' అనో ''నైలే—నైలే'' అనో లేకపోతే ''హైలే నైలే—హైలే నైలే'' అనో అంటాడు. ఏమిరా అంటే ''దేవుడున్నాడు. అహ లేడు. అహహ—ఉన్నాడు లేడు'' అంటాడు వేదాంత ధోరణిలో—మావాడు వేదాంతం చెప్పరలేండి—వారి ఇంతకూ ''హై'' అంటాడా ''నై'' అంటారా—మీరేమంటారు. ★

## చేతుల్లో బానిసను

### 29 వ పేజీ తరువాయి

సైతాన్ పున్నమినాడు అక్కడికి వెళ్లాలని నిశ్చయించుకున్నాను.

ఆ రాత్రి నా టెలిఫోన్ మోగింది.

''బ్రదర్ హోడ్ ! మన ప్రభువుకి సంజాయిషీ చెప్పుకో !'' అని, నే నెవరని అడిగినా సమాధానం ఇవ్వకుండా అవతలి వ్యక్తి టెలిఫోన్ పెట్టేశాడు.

అయిదు నిముషాల తర్వాత తలుపు తట్టారెవరో. బయట ఒక 'ఫాదరీ' కనిపించాడు. నల్లని దుస్తుల్లో ఉన్నాడు.

''మిమ్మల్ని కలుసుకోగలిగినందుకు సంతోషంగా ఉంది,'' అన్నాడు చెయ్యి ఊపుతూ. ఆయన నెమ్మదితనం నాలో ఎందుకో కలిగిన భయాన్ని తగ్గించింది. లోపలికి పిలిచాను. కొంతసేపు ఇవీ అవీ మాటాడాము.

''నా పేరు మిశ్రాన్'' అన్నాడు. నేను అతను వెళ్లేముందు ''మీది ఏ చర్చి?'' అని అడిగాను.

''మన ప్రభువు పంపించాడు హోడ్ !'' అని జవాబు చెప్పాడు అతను.

నేను అదిరిపోయాను. నా ఆశ్చర్యం నుంచి కోలుకునే ముందరే అతను వెళ్లిపోయాడు.

నా కుర్చీమీద చిన్న చీటీ ఉంది. ''తిరిగి రావాలి.'' అని ఉంది, అంతే ! బెదిరింపులేదుకదా అని సంతోషించాను. అయినా, నాకు విముక్తి లేదని వారు నిర్ణయించారన్నమాట.

పున్నమినాడు 'రింగ్‌వుడ్' అడవి దగ్గరికి కారులో వెళ్లాను. చీకటి పడిన తర్వాత నడిచి, నిర్ణీతస్థలం చేరుకున్నాను.

ఎవరూ లేరు. కొంతసేపు వేచి చూశాను. ఇక లాభం లేదనుకుని తిరుగుముఖం పట్టాను. కాని, చెట్లనీడల లోనుంచి, చీకట్లో కాగడాల వెలుగులు, శబ్దాలు హఠాత్తుగా వచ్చాయి.

నా చుట్టూ మధ్యంగా నుంచుని ఉన్నవారితో, వణుకుతున్న గొంతుకతో అన్నాను ! ''నేనే హోడ్‌ని. తిరిగి వచ్చేశాను !''

వాళ్లు ఇంకా నవ్వుతుండగానే నా మీదకి నడిచి రావటం ప్రారంభించారు. నేను భయంతో, ''మాటాడండి ! మాటాడరేం ?'' అని అరిచాను.

కాగడాలు నా కళ్లు మిరిమిట్లు గొలిపాయి. కళ్లు కప్పుకుని పరిగెత్తాను. ఒక చెట్టుకొమ్మ తగిలి కిందపడిపోయాను. ఎలాగో ఇల్లు చేరుకున్నాను. నా లాగూ చిరిగిపోయింది. నా భార్యతో దారిలో తాగి ఉన్నవారితో కలియబడ్డానని అబద్ధం చెప్పాను. ఆమెకి సైతాన్ సంఘం గురించి తెలీదు.

ఈ సంఘటన తర్వాత బెదిరింపులూ, హెచ్చరికలూ ఎక్కువ అయ్యాయి.

''డిబ్బో నీ పని అయిపోయింది !''

''ఇంకెంతకాలం బతుకుతావులే !''

టెలిఫోన్‌లో బెదరింపులూ, కాగితం చీటీల హెచ్చరికలూ నన్ను పిచ్చివాడిని చేసేస్తున్నాయనిపించేది.

ఇవి ఉత్త బెదిరింపులు కావని త్వరలోనే తెలుసుకున్నాను. (ఇంకావుంది)


### నెలకు రు. 400 సంపాదించండి

డ్రాయింగ్ & పెయింటింగ్ గైడ్. ఇటీవల ప్రచురించిన ఈ ఉత్తమ పుస్తకం సహాయంతో డ్రాయింగ్, స్టెన్సిల్స్, సైన్–బోర్డు తయారుచేయుటం నేర్చి, డ్రాయింగ్ మాస్టర్, డ్రాఫ్ట్స్‌మన్, పెయింటర్, డిజైనర్ (ఆర్టిస్ట్) గా పనిచేయండి. 400 పటములు, ముఖ్యమైన పాఠములుగలవు. ధర రు. 6/– ఎంబ్రాయిడరి డిజైన్ పుస్తకం రు. 6/– సచిత్ర ట్రాన్సిస్టర్ రేడియో గైడ్ రు. 4/– ప్రతి పుస్తకమునకు పోస్టేజి రు. 1–25 అదనం.

ILFA BOOK DEPOT, (APT)
Rafatganj, ALIGARH (U.P.)

పండిత
డి. గోపాలాచార్యులవారి
బ్రాహ్మామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

### తెల్లమచ్చలకు ఉచిత వైద్యము

"స్విత్రికా" తెల్లమచ్చలను సమూలముగా నాశనము చేయుటలో విశిష్టమైన ఆయుర్వేద ఔషధము. రాత్రింబవళ్లు కష్టపడి సాధించిన దివ్య ఔషధము. ఒక నెల రోజులు ప్రచారమునకై ఉచితముగా ఒక సీసా మందు పంపబడును. వ్యాధికాలము ఉత్తరంలో వ్రాయండి.

Shyam Ayurved Bhavan (W)
P. O. Katrisarai (Gaya)

### నిరుద్యోగులకు ఒక అవకాశము
### ఎలక్ట్రిక్ రేడియో గైడ్

ఎలక్ట్రికల్ ఇంజనీరింగు, రేడియో రిపేరింగు, రేడియో మెకానిసమ్, ఇంటికి వైరింగు మరియు రేడియో, ట్రాన్సిస్టర్ రేడియోలు తక్కువధరకు ఇంటివద్ద తయారుచేయుట నీటన్నిటికి పూర్తికోర్సు నేర్చుకొనిడబ్బుసంపాదించండి. ఎలక్ట్రిక్ మరియురేడియో పనులన్నిటినిగురించిబోధించు ఉత్తమగైడు (300 పటములు) వెల రు 12–50. పోస్టేజిఅదనం రు. 2

EVEREST TRADERS (No. 6),
GANJ P. O. Aonla (Bareilly)